# నాగయ

కాళ్లు తేలిపోతున్నాయ్. తను బస్సు దగ్గరకు పొయ్యేలోగా పడిపోడు గదా! వొక్కపూట అన్నం తినకపోయే సరికే యెంత బలహీనంగా వుంది! జ్వరం రానంతవరకే తను మనిషి!

బస్సు యింకా రాలేదు. వొక క్రమ పద్ధతిలో నడవ్వు. పదినిమిషాల కోసారి, పావుగంట కోసారి-అంతా వాళ్లయిష్టం. అబ్బ! నిలుచుంటే కళ్లు తిరుగుతున్నట్టుగా వుంది. అది చాలక చురుకుంటున్న యెండ!

పోనీ రిక్షా యెక్కి పోతే! వుహుం. లాభంలేదు. బస్సయితే బేడతో పోతుంది. రిక్షాకి పావలా యివ్వుకోవాలి. అయినా తన దగ్గర డబ్బులేవీ? రెండు రోజుల్లో జీతాలొస్తాయి. నాల్గవ తారీకెప్పుడొస్తుందా అని తహతహ.

బ్రతికొచ్చురా బాబూ! అనుకున్నాడు బస్సు చూచి. వచ్చినబస్సు తిన్నంగా వెళ్లవచ్చునా? లేందే! మధ్యమధ్య పావుగంటల మజిలీలు! నోరు మూసుకొని కూచోరు జనం. వొకటేరొద-తను జ్వరంతో బాధపడుతున్న వ్యక్తి అని కొంచమన్నా గమనించరు!

తను అనుకున్నంతే అయింది. డాక్టరెక్కడికో వెళ్లాడట! అరగంటవరకు తిరిగి రాడట. ఆస్పత్రిలో పట్టుమని పది నిమిషాలు కూచుని పేషెంట్సుని చూడడు. రావడమే పదింటికి-సిమ్మెంటు బల్లలమీద కూర్చుంటే నడుములు విరిగి పోతున్నయ్ తనకి.

డాక్టరు వచ్చాడు. కానీ వచ్చినవాడు వెంటనే యెవరితోనో రాజకీయాల చర్చ లంకించుకున్నాడు. యెంతకీ తెములడు. డాక్టర్లకి రాజకీయా లెందుకో? హాయిగా ప్రాక్టీసు చేసుకుంటూ నాలుగురాళ్లు సంపాదించవచ్చు. రాజకీయాల్లోకి దిగి రెంటికీ చెడ్డరేవళ్ళవుతారు తను చెప్పేదేదో సరిగా వినిపించుకోడు-గబగబ చీటి రాసేస్తున్నాడు డాక్టరు.

"ఇదిగో-ఈ మాత్రలు కొని రోజుకి మూడు వేసుకో!" అన్నాడు.

తనేదో నసిగాడు. డాక్టరు వినలేదు. తన దగ్గర డబ్బుల్లేవన్న సంగతి డాక్టరుకేం తెలుసు!

"మాత్రలు రెండురోజుల తర్వాత కొన కూడదాండీ!" తను అడిగాడు.

"వుహుం. మిక్శ్చర్‌తోపాటు అవీ వాడాలి లేకుంటే జబ్బు ముదురుతుంది సుమా!"

దాంతో నోరు మూసుకొని బయట పడ్డాడు తను-మందు తప్పకుండా కొనమన్నాడు గాని యెల్లా కొనడం? అప్పుకూడ వుట్టదాయె. తన స్నేహితులంతా గుమస్తాలే! అందరూ ఖాళీ జేబుల్తో జీతాల కోసం మీనమేషాలు లెక్క పెడుతుంటారు.

కష్టాలన్నీ కట్టగట్టుకొని వస్తాయెందుకో అనుకున్నాడు. ఆఖరికి బ్రెడ్ కొనడానిక్కూడా చిల్లర డబ్బులు లేవు తనదగ్గర. తన ఆశలన్నీ సుబ్బారావుమీదే-వాడొక్కడే తనకి ఆఫీసులో ఆప్తమిత్రుడు. యెలాగైనా సంపాదించి పెడ్తాడు నాలుగు రూపాయలు.

బస్సుదిగి అట్లాగే మూలుగుతూ, వుస్సురస్సురంటూ సుబ్బారావు యిల్లుచేరి "సుబ్బారావ్!" అని కేకవేశాడు.

"లేరండీ! యిప్పుడే ఆఫీసుకి వెళ్లారు!" అని యింట్లోంచి జవాబు వచ్చేసరికి తన ప్రాణాలెగిరిపోయి నట్టయినయ్. ఆఫీసుకు వెళ్ళేందుకు యింకా అరగంట టైం వుండగానే వెళ్లిపోయాడేం? భలేగా కలిసి వస్తున్నయ్ పరిస్థితులని విషాదంగా నవ్వుకున్నాడు తను.

తడబడే కాళ్లతో నడుస్తున్నాడు ఆశలన్నీ వదులుకొని- "యేరా అలా వున్నావ్?" అని మూర్తి యెదురుపడి అడిగాడు.

"జ్వరం వస్తోంది భాయ్!"

"యెప్పట్నుంచీ?"

"నిన్న సాయంత్రంనుంచీ!"

"అయ్యోపాపం! మరి డాక్టరు దగ్గ కెళ్లావా?"

"ఆఁ! చూడు మూర్తీ! సుబ్బారావ్ ఆఫీసులో కనిపిస్తే వోమాటు అర్జంటుగా మా యింటికి రమ్మంటావ్ గదూ?" అన్నాడు తను.

"సరే!" మూర్తి వెళ్లిపోయాడు.

నడిచే వోపిక యేమాత్రం లేక రిక్షా యెక్కి యిల్లు జేరుకునేసరికి తన భార్య చంటికుర్రాణ్ని వోదార్చుతోంది. కుర్రాడేడుస్తూనే వున్నాడు.

"యేమండీ! డాక్టరు మందిచ్చాడా?" అడిగిందావిడ.

"ఆఁ! మందుకొనాలి కూడా!"

"అయ్యో! మందుకొనాలీ. వూరుకో బాబూ! చూడు! మీ నాన్నగారికి జ్వరం వచ్చింది, వూరుకో!"

"చేతిలో దమ్మిడీ లేదు. మందు కొనడమెల్లా హేమా!"

"యేం చేదామండీ! యింట్లో కట్టెపుల్లలు కూడా అయిపోయాయి"

వొళ్లు మండిపోయింది. మందు యెలా కొనాలో అని బాధపడుతూంటే కట్టెపుల్లల కొచ్చింది తొందర! ఆడవాళ్ళకి కొంచమైనా యుక్తాయుక్త పరిజ్ఞానం వుండదా అని గొణుక్కున్నాడు జ్వరం విసుగులో—

"పక్కింటివాళ్ళని వో అయిదురూపాయలు అప్పు అడిగేదా?"

"నీకేం మతిపోయిందా హేమా! మనం యీ యింట్లో కొత్తగా చేరాం. పరిచయం లేనివాళ్ళని అప్పెలా అడగ్గలం?"

"అవసర మొచ్చినప్పు డేంచేస్తాం?

"యేమైనాసరే-ఆపనిమాత్రం చెయ్యవద్దు!"

తనకిక మాట్లాడే ఓపిక లేకపోయింది. మంచంమీద నడుం వాల్చాడు-ముక్కు

ల్లోంచి వెచ్చగా వస్తోంది శ్వాస. వొళ్లంతా హూనమైనట్టుగా వుంది. హేమ తన వొంటిమీద చెయ్యివేసి, "మీవొళ్లు యింత మసిలిపోతుందేమండీ!" అంటూ ధర్మామీటరు తెచ్చింది. చూశాడు. 103 డిగ్రీల జ్వరం. తనకు తెలుసు-యెందుకు జ్వరం యెక్కరాదూ? వొళ్లు బాగా అలసిపో లేదూ నడిచి నడిచి?

కళ్లు మూసుకున్నాడు బాధగా. ఆ చీకట్లో యేమిటేమిటో సుళ్లు తిరుగుతున్నాయ్ కళ్ళముందు. మంచంమీద తను వొక పక్కకి జారిపోతున్నాడు. భయంగా మంచం గట్టిగా పట్టుకున్నాడు. మళ్ళీ రెండోపక్కకి జారిపోతున్నాడు. కళ్ళముందు చీకట్లో యేవేవో తళుక్కుమంటోంది. ఆ వ్యథ భరించలేక కళ్లు తెరిచాడు—నీరసంగావుంది-

తలుపు తట్టిన చప్పుడు. సుబ్బారావే అయివుండాలి. "యెవరూ?" అన్నాడుతను.

"నేనేరా;" సుబ్బారావు గొంతుకే!

"లోనకురా!"

తలుపు నెట్టుకుని సుబ్బారావు వచ్చాడు, "యేరా! యెలాగుంది వంట్లో!" అంటూ.

"నిన్నటినుంచి జ్వరం వస్తోంది. ఇవ్వాళ అటు యిటు తిరిగేసరికి టెంపరేచరు యెక్కువైంది!"

యేమిటో మాట్లాడుతున్నాడు గాని డబ్బుసంగతి త్వరగా చెప్పేయాలని ఆదుర్దా. వో అయిదునిమిషాలు అయిన తర్వాత తను యెంత యిరుకులో పడ్డాడో సుబ్బారావుకి నివేదించాడు.

"నా పరిస్థితీ అధ్వాన్నంగా వుంది. కానీ నీవిషయం చూస్తుంటే నాకు మరీ యిదిగావుంది. ఈరోజు వొకరిద్దరు డబ్బిస్తామని ప్రామిస్ చేశారు. సాయింత్రానికెలాగయినా సాధించుకొస్తాలే!" అన్నాడు సుబ్బారావు.

సుబ్బారావుకోసం యెదురుచూశాడు. సాయంత్రం ఐంది. చీకటి పడుతోంది. తనవొంట్లో టెంపరేచరు యెక్కువైంది పుదయంకన్నా—మాత్రలు కొందామనే డబ్బుకోసం అంత ఆదుర్దా. టెంపరేచరు అందుకే యెక్కువైందేమో! డాక్టర్లమీద, మిత్రులమీద, డబ్బున్న వాళ్ళమీద మండిపోతున్నాడు లోలోన-టెంపరేచరు వేడి చాలదన్నట్టు. అంతా స్వార్థం, అంతా భేషజం, అని వుక్రోషం వెళ్ళబుచ్చాడు. మనస్సులో యేదో ఆందోళన. ఇంకా జ్వరం యెక్కువైతే యేమిటి దిక్కు? తనెక్కడికన్నా పారిపోతే బాగుండునని పించింది; ఆ విరక్తి భావంలో-

యెనిమిది తొమ్మిది గంటలప్పుడు గాబోలు సుబ్బారావు వచ్చాడు. తనేదో భావనా ప్రపంచంలో వున్నాడప్పుడు. సుబ్బారావు సంతోషవార్త తేలేదు. డబ్బుకోసం తనెంత అవస్థపడ్డాడో చెప్పాడు బాధతో-గోపాల్రావు యిస్తానంటూ రెండుసార్లు తిప్పి మూడవసారి యింట్లోంచి మాయమయ్యాట్ట. శర్మ, పుదయం వెళ్తే సాయంత్రం రమ్మని, సాయంత్రం కొట్టుదగ్గర కెళ్ళేసరికి తనని చూచి యేదో పని వున్నట్టు యెవరితోనో మాట్లాడుతూ చరచర బయటికెళ్లి పోయాడట—తనకోసం ప్రత్యేకంగా శలవు పెట్టి తిరిగాడు సుబ్బారావు! అతడి శ్రమంతా వృధా పాపం! యేనాటికయినా గోపాల్రావు, శర్మలకు పాఠం చెప్పలేకపోతాడా! సుబ్బారావు చాల విచారంగా వెళ్లిపోయాడు తన నిస్సహాయతకి-

తనకా రాత్రి తిండిసున్న- జ్వరంవేడి, మాడే కడుపుతో నిద్ర సరిగా పట్టలేదు. మరుసటి రోజుకల్లా విచిత్రంగా జ్వరం

## శ్రీ పి. శ్రీనివాసరావు

తగ్గిపోయింది. బహుశ లంఖణాలవల్ల అనుకున్నాడు. సుబ్బారావు వచ్చి పరామర్శించి పోయాడు. యిడ్లీతిని కాఫీతాగాడు తను. పదకొండు గంటలకి పోస్టుజవాను వచ్చాడు.

"ఉత్తరాలున్నాయా?" అడిగాడు

"కాదండీ-మనిఆర్డరు!"

"మనియార్డరా? మనిఆర్డరే? నిజంగానే?"

"అవునండి—"

తీసుకొన్నాడు. నిజంగానే! పదిహేను రూపాయలొచ్చాయి. రెన్నెల్ల క్రితం ప్రచురించబడ్డ కథకి ప్రతిఫలం-తనకా కథే జ్ఞాపకంలేదు. ఈ వొచ్చే డబ్బు రెండురోజులముందు రాగూడదూ, అనుకొన్నాడు.

కాస్సేపాలోచించాడు. ఆలస్యంగా వచ్చినా ఫరవాలేదనిపించింది తనకేదో ఘనవిజయం లభించినట్టుంది. యేదో వొకటి చెయ్యాలి. చెయ్యాలి తప్పకుండా-ఉత్సాహం ముందుకు నెడుతుంటే, బలహీనత వెనక్కు లాగుతోంది. గబగబ భోంచేసి, రిక్షాయెక్కి తిన్నగా సుబ్బారావు యింటికెళ్లాడు యెంతో వుల్లాసంగా—

తనని చూసి ఆశ్చర్యంగా "యిలా వచ్చావేం?" అన్నాడు సుబ్బారావు.

"యేమీలేదు. మనకి యీరోజున డబ్బులొచ్చాయోయ్! నడు-అలా వెళ్దాం!"

"డబ్బులొస్తే?... నాకేం అర్థంగావడం లేదు." సుబ్బారావన్నాడు.

"అదేమిటోయ్! మనకి డబ్బులెందుకు రావడం? ఖర్చుచేయడానికా? యింట్లో పెట్టి పూజచేసేందుకా? నడునడు!"

సుబ్బారావుని జబ్బపుచ్చుకుని లాక్కొచ్చాడు. బలవంతాన సుబ్బారావుని రిక్షా యెక్కించాడు. "నడవడమేమిటి యీరోజున-నాన్సెన్స్!" అంటూ—

దోవలో కృష్ణారావు కనిపించాడు. దీనంగా, గాభరాగా వెడుతున్నాడెక్కడికో-రిక్షా ఆపి పలకరించాడు. కృష్ణారావు కూతురికి తీవ్రంగా జ్వరం వచ్చిందట-డాక్టరుకోసం వెడుతున్నాట్ట-

"అయితే డబ్బు కావాలా? తీసుకో!" అంటూ కృష్ణారావుకి రెండు రూపాయలు అందించాడు. కృష్ణారావు తెల్లముఖంతో "యిదేమిటి?" అన్నాడు.

"అయితే యింకో రూపాయి యిదిగో!" రూపాయి యిచ్చాడు-రాజ్యం దానమిచ్చే ధీమాలో. కృష్ణారావు దిగ్భ్రమచెందినట్టు చూస్తుంటే, "నువ్వేం గాభరాపడకు, తిరిగి యివ్వనక్కర లేదులే!" అంటూ వెటకారంగా నవ్వాడు తను.

రిక్షాలు గోపాల్రావు యింటిముందు ఆగాయి. గోపాల్రావు బయటికొచ్చి, పలకరించాడు.

(19-వ పేజీ చూడండి)

వైబ్రో
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానము కలుగ జేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.
రు 2-8-0
కృష్ణా లేబరేటరీ
బెజవాడ

రామయ్య గద్దెనుండి క్రిందికురికి నాగన్నను తరుముతూ వెంటబడ్డాడు. నాగన్న మార్కెట్టుగేటుదాటి విశాలమైన రోడ్డు మీదకు వచ్చాడు. కుడిచేతివైపునుండి ఒక కారు చాలా వేగంగా వాడి వైపుకు వస్తోంది. కారు వచ్చేలోగా తను రోడ్డు అవతలివైపుకు వెళ్ళగలిగితే, రామయ్యకు ఆ కారు అడ్డువస్తుంది. ఈ లోగా తను వెళ్లిపోవచ్చనుకున్నాడు. కారు ప్రమాదం జరిగేటంత దగ్గరగా వచ్చేసింది. కాని ఇంక వానికి వేరే మార్గంలేదు. రామయ్య కూడా అప్పటికి చాలా దగ్గరగా వచ్చేశాడు. ధైర్యంచేసి ముందుకు పరిగెత్తాడు. ఇంతలో పెద్ద దప్పుడు చేస్తూ, సడన్ బ్రేకుతో కారు ఆగిపోయింది. చుట్టూ జనం మూగారు. “ఎవరో పిల్లాడు కారుకిందపడిపోయాడు” అన్నమాట వెలువడింది. డ్రైవరు కారు చక్రాల కిందనుంచి నాగన్నశరీరాన్ని ఇవతలకి తీశాడు. పాపం! నాగన్న చనిపోయాడు. ఆ రెండు మామిడిపళ్లు నాగన్న గుప్పిటనుండి జారి, చితికిపోయి, ఆ అదృష్టహీనుని శరీరంనుంచి చిందినరక్తపు కాలువల్లో, మాంసపుముద్దల్లా ఎర్రగా రోడ్డుప్రక్కనున్న మునిసిపాలిటీ విద్యుద్దీప కాంతుల్లో వికృతంగా మెరియసాగాయి.

“రామ! రామ!” అన్నాడు తరుముకొచ్చిన రామయ్య “వాడు చాలా మంచివాడు. వాడు ఎందుచేత ఆ రెండు మామిడిపళ్లు దొంగిలించాడో నా కాశ్చర్యంగా వుంది. నన్నడిగివుంటే, వాడికి కావలసినన్ని ఇచ్చివుండేవాడిని. వాడంటే మా కంత అమితమైన ఇష్టం!” అంటూ రామయ్య అచ్చటనుండి వెళ్లిపోయాడు. ★

# నగదు

(15-వ పేజీ తరువాయి)

“జ్వరం తగ్గిందా? నయమేనా?” అంటూ.

“ఆఁ! డా. నీకోసమే వచ్చాం-కాఫీ తాగివద్దాం రా!“

“యిప్పుడే తాగాను” ననిగాడు గోపాల్రావు.

“ఫర్వాలేదు. రా!”

తను స్వీట్సు, హాట్సు గబగబ ఆర్డరిచ్చాడు గోపాల్రావు ఆశ్చర్యపడి చూస్తుంటే-

“తినవయ్యా! డబ్బులెందుకూ? ఖర్చు చెయ్యడానికొకూ?” తనలా మాట్లాడుతుంటే మరీ రిత్తపోయాడు గోపాల్రావు.

బిల్లు పుచ్చుకొని, సర్వర్కి పావలా యిచ్చాడు “తీసుకోవోయ్! అలవాటు లేదా? అయితే యేంలే? తీసుకో! నా డబ్బులు గుల్లు పెట్టవులే!”

వ్యంగ్యంగా నవ్వు.

గోపాల్రావుని వదిలి సరాసరి శర్మషాపుకెళ్లాడు.

“వంట్లో నయమేనా?”శర్మకుశలప్రశ్న.

“ఆఁ! మీ కటాక్షంవల్ల!“ ఆమాటవిని శర్మ వులిక్కిపడ్డాడు.

కాసేపు అటు యిటు షాపులో పచారు చేసి, చాల వస్తువులు తీసుకొన్నాడు.

“వీటి అన్నిటిదీ మొత్తం యెంతయిందో చెప్పు శర్మా!

“ఇన్నా? ఇవన్నీ యేం చేసుకొంటావ్?”

“భయంలేదు-అంతా యీరోజు నగదు. అదిగో నీబోర్డు వుందిగా ‘యీరోజు నగదు, రేపు అప్పు’ అంటూ!”

శర్మ మాట్లాడలేదు కొన్ని క్షణాలు.

“ఆరురూపాయల, మూడణాలు” అన్నాడు లెక్కవేసి-

డబ్బిచ్చి వేశాడు. సామాన్ల పార్శిలు సుబ్బారావు కందించాడు పద పోదాం అంటూ-

“ఏమోయ్ సుబ్బారావ్! యీరోజు నగదు రేపు అప్పు. అంతేగా జీవితం” అంటూ నవ్వాడు వికటంగా. సుబ్బారావు అవునన్నట్టు తల పంకించాడు. ★


## కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకముధర రు. 1-8-0. పోస్టుఖర్చు అ. పి. రు. 1-14-0 మనియార్డరుచేయవలెను. వి. పి. లేదు. జైహింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 26 బీటు మద్రాసు.

